


మబ్బులు పట్టిన సంధ్యాకాశం లాగ ఉంది రామనాథం మనస్సు. ఒకకాలు విరిగిన కుర్చీకి అరిన అప్పడం లాగ అంటుకుపోయి కూర్చున్నాడు. తలను రెండు అరిచేతులతో పట్టుకున్నాడు. ఆ తలలో ఆలోచనలు తుప్పు కత్తులతో యుద్ధం చేస్తున్నాయి. జీవిత సమస్యల సంఘర్షణ జోరుగా సాగుతోంది...

సదేళ్లుగా చేస్తున్న గుమాస్తా ఉద్యోగం పోయింది. అందుకు కారణం—వ్రకించిన తన కర్మేగానీ. తను చేసిన తప్పు లేదు. తనకి ఉద్యోగమిచ్చి తన చీకటి బ్రతుకులో చిన్న అగ్గిపుల్ల వెలిగించిన ధర్మాత్ముడు గుండెజబ్బుతో గుటుక్కుమన్నాడు. ఆయన కొడుకులు పంపకాలు తేలక, కొట్టును మూసేసి, అమ్మకానికి పెట్టారు. ఫలితం: తన ఉద్యోగం వూడడం. అదొక సమస్య.

కొండవీటి చేంతాడులాంటి దీర్ఘవ్యాధిని పెంచుకున్న కన్నతల్లిని బ్రతికించుకొనేందుకు అరొందలు అప్పు జేశాడు. ఆవిడ బ్రతక లేదు. అప్పు మాత్రం మూడేళ్లలో తడిసి మున్నూరైంది. దానికి ఆ అప్పుదారు 'షైలాక్'లా తన రక్తమాంసాల్ని పోకడ పెట్టేందుకు ఆవురావురు మంటున్నాడు. అదింకో సమస్య.

పెద్దకూతురు పిచ్చిమొక్కలా పెరిగి పెళ్లీడుకొచ్చి, 'నాకు మొగుడ్ని తెస్తావా? మూడు చెరువుల నీళ్లు తాగుతావా?' అంటూన్నది. అది ఘోరో సమస్య.

సర్వీసులో ఇంక్రిమెంట్లు శూన్యం గానీ, ఏటా ఓ పిల్ల చొప్పున సంతానం దిగుమతి చేశావు. వాళ్లకి తిండి పెట్టు. బట్ట కట్టు. చదువులు చెప్పించు. ఫీజులు చెల్లించు. డబ్బు చాలకపోతే తలతాకట్టు పెట్టి, అప్పులు చేయి. వాటిని తీర్చలేక పోతే అఘోరించు. అన్నట్టువుంది భార్యామణి ప్రవర్తన. అది ఇంకో సమస్య.

నిరుద్యోగం.

తనకోసం అప్పులిచ్చిన వాళ్ల వేట. వాళ్లను తప్పించుకొని సందులూ గొందులూ పట్టుకు తిరగడం.

ఇంట్లో పొయ్యిమీద కుండ రోజూ వేళకు ఎక్కక పోవడం. దానితో పిల్లల గోల—ఆకలి ఆకలి అంటూ రెండో కొడుక్కి పోలియోవల్ల కాలూ చెయ్యీ చచ్చుబడడం వాడిగోడుకు ఇంటి గోడలు దద్దరిల్లడం.

భార్యకు మళ్లీ నెలతప్పి మూడునెలలైంది.

ఇదే తన వర్తమాన జీవితం!—సమస్యల తోరణం. బాధల ఊరేగింపు, చీకటి సుయ్యారం!

— తన సమస్యలకూ, బాధలకూ, చెదలు

పెట్టిన బ్రతుక్కా—ఒక్కటే పరిష్కార మార్గం. డబ్బు! డబ్బు పుష్కలంగా వుంటే ఈ సమస్యల కారు మబ్బులన్నీ ఇట్టే చెదిరిపోతాయి. మరి డబ్బు ఎక్కడిది? ఎవరిస్తారు? ఎక్కణ్ణుంచి వస్తుంది? తను సంపాదించలేడు. అవకాశాలు లేవు. ఈ జీవితం ఇంతే! రోజు రోజుకి అధోగతి బాటలో జారిపోవడమే! పరిష్కారం లేదు. ఆలోచనలతో బుర్రను బద్దలు చేసికోవడం, గుండెకు మురికి పట్టించుకోవడం, క్షణ క్షణమూ కృంగి కృశించిపోవడం—వృథా, వృథా! బ్రతుకు వ్యర్థం. జీవించడం నిష్ప్రయోజనం. మరణమే మంచిది. 'జాతస్య మరణం ధ్రువమ్' అన్నారు పెద్దలు. బాధలతో బ్రతుకంతా ఏడ్చేకంటే, ఏడ్చే వాళ్ళకేసి చూస్తూ కుమిలిపోవడం కంటె, నుదుట మీద నిలిచిన దారిద్ర్యరేఖను తొలగించడానికి ప్రయత్నించడం కంటె—ఆత్మహత్య అన్ని సమస్యలకూ అంతిమ పరిష్కార మార్గం.

రామనాథం కుర్చీలోంచి బరువుగా లేచాడు. అంతకంటె బరువైన నిర్ణయం ఆయన మనస్సులో ఘనీభవించింది. ఉత్తరీయాన్ని వల్లెవాటుగా వేసుకున్నాడు. ఇల్లు బయలుదేరాడు.

'ఎక్కడకు పోతున్నారు?' అన్నది భార్య.

'ఏట్లోకి' అనుకున్నాడు రామనాథం.

'నాన్నా! నాకు చాకలెట్లు తెచ్చిపెట్టు' అంటూ కేకవేశాడు పోలియో వచ్చిన రెండో కొడుకు.

'నాన్నా! నాకో కళ్ళ పతంగీ తీసుకురా!' అన్నాడు మూడో కొడుకు.

'నాన్నా! నాకు ఓ బేడ మల్లెపూలు...' అన్నది పెళ్ళికోసం తపిస్తూన్న పెద్ద కూతురు.

'డాడీ! నాకు ఐస్‌క్రీమ్' అన్నది రెండోకూతురు.

'నాన్నా! నాకు మొక్కజొన్న కండెలు' అన్నది మూడో కూతురు.

'కోర్కెలకేం పందెపు గుర్రాలు. వాటి గిట్టలకింద దుమ్ముకూడా మనకు దక్కదు' అనుకున్నాడు రామనాథం.

వీధిన బడ్డాడు రామనాథం. గాలికి నడుస్తున్నాడు. ఆ క్షణంలో ఆయన దృష్టిలో ప్రపంచమంతా గాలిలో గడ్డిపోచతో సమానం. ఈ మేడల్నూ, కార్లూ డబ్బు, గలవాళ్ళూ, వాళ్ళు అనుభవించే భోగభాగ్యాలూ—అన్నీ క్షణ భంగురాలు. నీటి బుడగలు. బ్రతికేవాళ్ళు పాపాత్ములు. బ్రతకాలని ఆరాట పడేవాళ్ళు పాప పంకిలంలో కూరుకుపోయే వాళ్ళు. చచ్చినవాళ్ళు పుణ్యాత్ములు. చావాలని అనుకొనే వాళ్ళు స్వర్గానికి ఉన్న దారిని ఎక్కబోతూన్న వాళ్ళు.

ఆత్మహత్య చేసుకోడానికి దృఢంగా నిర్ణయించుకున్న రామనాథం ఆ వీధి మలుపులో ఉన్న ఓ మెడికల్‌షాపు దగ్గరకు వెళ్ళాడు—నిద్రమాత్రలు కొనుక్కోడానికి. ఆయన్ను ఓ బిచ్చగాడు అడ్డు తగిలాడు. రేగి కంపలాంటి జుత్తు; పీక్కుపోయిన కళ్ళు; చిరిగిచీరి పీలికలు కారుతూన్న చొక్కా, పైజమా—ఇట్టే పోల్చుకోవచ్చు ప్రజల దానధర్మాలమీద బ్రతుకు బండిని దొర్లిస్తున్న అభాగ్యుడని.

'బాబూ! ఒక్క అయిదు పైసలు ఇప్పించండి.'

రామనాథం అతనికేసి రెప్పలు విల్చి చూశాడు. లాల్చీ జేబులో చేయిపెట్టి వెతికాడు. చిల్లరలేదు. రూపాయి నోటు ఉంది. దానధర్మాలు చేయడం ద్వారానే మనిషి పుణ్యం సంపాదించుకో గలడు. గతంలో తనది ధర్మంచేసిన చేయికాదు. అయినా చావబోతున్నప్పుడు ధర్మం చేస్తేనైనా పుణ్యంవచ్చి—వచ్చేజన్మలో భోగభాగ్యాలతో తులతూగే బ్రతుకు లభిస్తుందేమో!

'ఇస్తా, రా!' అన్నాడు రామనాథం మెడికల్ షాపులోకి దారితీస్తూ.

ఆ బిచ్చగాడు ఆయనవెంటే షాపులోకి నడిచాడు.

రామనాథం కౌంటర్ దగ్గర రూపాయ మార్చి చిల్లర తీసుకున్నాడు. అయిదు పైసలు ఆ బిచ్చగానికి ఇచ్చాడు. ఆబిచ్చగాని మొహం సంతోషంతో అడుగు వెడల్పయింది.

'థాంక్యూ బాబుగారూ! ప్రొద్దున్నుంచి అడుక్కుని అడుక్కుని తొంభై అయిదు పైసలు పోగు వేశాను. అయిదు పైసలు తక్కువైనాయి—లాటరీ టిక్కెట్టు కొనడానికి. రేపే డ్రా. ఫస్టు ప్రైజు మూడు లక్షల రూపాయలు. ఈసారి తప్పకుండా ఫస్టుప్రైజు కొడతాను. ఆ డబ్బుతో మేడ కడతాను. పెద్ద కారు కొంటాను. మిగతా డబ్బు బ్యాంకులో

డాక్టర్ కబుర్లు

## చలి ప్రదేశాలలో చేతులు

ఇది బాగా చల్లగా ఉండే ప్రాంతాల వారిని ఉద్దేశించి రాయబడింది. ఇటువంటి చోట్లలో ఇంటిపనులు చేసుకునే కొందరు ఆడవారి చేతులు గరుకుగా అయి దురదలు పుట్టవచ్చు. దానికి మంచిమందులు ఎన్నో ఉన్నాయి. వాటిలో 'బోరిక్ ఏసిడ్' ద్రావకం ఒకటి. (సుమారు ఒక లీటర్ నీళ్లలో మూడు చెంచాల బోరిక్ ఏసిడ్ స్ఫటికాలు కరగబెట్టాలి) చేతులని రోజుకి మూడు సార్లు ఈ ద్రావకంలో, తడవకి 20 నిముషాల చొప్పున, నానబెట్టుకోవాలి.



ఇదికాక మూసెలు, క్రీములు ఎన్నో ఉన్నాయి. డాక్టర్లు చెప్తారు.

హెచ్. ఎల్. హెర్సన్‌సోన్
(కాపీరయిటు)

## No. 61 - 18 CLUES

(1) Everywhere there are people who in one way or another are **Afflicted / Isolated** and cannot join in normal life.

(2) Men react in strange and unpredictable ways when **Afraid / Angry.**

(3) We cannot change our **Character / Culture,** we can only enlarge it.

(4) What is education worth if it cannot train our mind in the art of living decently and honourably, with grace and **Charity / Dignity?**

(5) Man must outlaw **Cruelty / Poverty** as he is now seeking to outlaw war.

(6) Much of mental illness is a result of lack of harmony between **Feeling / Living** and thinking.

(7) To **Hate / Help** an enemy is to conspire with him for our own defeat

(8) In general, you do what you do because it is what you **Have / Want** to do.

(9) **Health / Youth** is a state of happy, bubbling vigour and energy.

(10) The man who is not willing to give to every other the same **Individual / Intellectual** rights he claims for himself is dishonest, selfish, and brutal

(11) In modern **Industry / Society** elasticity and adaptability to changing circumstances must be of paramount consideration.

(12) Humanity can be welded together only by love, by sympathy, by **Justice / Tolerance,** not by jealousy and hatred.

(13) No people, indeed, can long enjoy more **Liberty / Prosperity** than that to which their situation and advanced intelligence and morals fairly entitle them.

(14) History tells us that race **Memories / Prejudices** long endure.

(15) **Philosophy / Poverty** is like an iceberg. Although submerged cold and impersonal, it can crash into our lives.

(16) The dislike of **Taxation / Tradition** is just one example of our failure to acknowledge our debt to other members of the human family.

(17) As is one's philosophy, so is one's **View / Way** of life.

(18) It takes stubbornness but not courage to reject the entreaties of the **Weak / Wise**

**గమనిక:** పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనది ఒక్కొక్క క్లూ యందలి పదములు అక్షరవరుస క్రమములో వ్రాయబడినవి. క్లూల యందు మొదటి పదములు అక్షర వరుస క్రమములో నున్నవి. ఈ కొటేషనులు యే పుస్తకమునుండి తీసుకొన్నది ఆఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

## లిట్‌క్విజ్ నెం. 61 – 18 క్లూలు

1. ఎక్కడలా ఏదో ఒకవిధంగా పీడితులై / ఏకాంతులై యుండి నియమబద్ధ జీవనంలో సమ్మిళితులై వుండజాలని జనులు గలరు.

2. జనులు భయభీతులై / క్రోధితులైనప్పుడు వింతైన మరియు అచింత్యమైనవిధానంగా ప్రతిక్రియలు జరుపుదురు.

3. మనము మన చారిత్రము / సంస్కృతిని మార్చజాలము దానిని కేవలం విస్తరింపగలము.

4 శిక్షణ శిష్టతగాను, గౌరవనీయంగాను, మర్యాదతో మరియు ఉదారత/సన్మానతగా జీవనం గడిపే కళలో నేర్పుగా మన మనస్సును తయారు చేయ జాలకపోయినచో ఏమి ప్రయోజనకారి.

5. మానవుడు ఇప్పుడు యుద్ధ విరమణకు యత్నించుచున్నట్లే క్రూరతా/దరిద్రతా నిర్మూలనకు యత్నించితీరవలెను.

6. మనోవ్యాధికి అధికమంతున కారణం చిత్తవృత్తి/జీవనం మరియు చింతనలమధ్య అనురూపతాలోటే.

7. విరోధిని అసహ్యించుట/సహకరించుట స్వయంగా మనపరాజయంకోసం అతనితో కుట్రచేయుటయే.

8. సామాన్యంగా, మీరు చేయుదలచినదే చేయుదురు. ఎందుకనగా మీరుచేయవలసింది/కోరేదిఅదే.

9. ఆరోగ్యం/యౌవనం ఆనందజనక ప్రఫుల్ల బలం మరియు శక్తియొక్క రూపం.

10. తనదైనటువంటి వ్యక్తిగత/బౌద్ధిక హక్కును తదితరు లెవ్వరికి సమకూర్చ నిచ్చగించని మానవుడు అవిశ్వసనీయుడు, స్వార్థుడు మరియు క్రూరుడు.

11. ఆధునిక పరిశ్రమ /సమాజంలో మారుచున్న పరిస్థితులనుబట్టి యథాస్థాపకం మరియు అనుకూలత సర్వోత్తమ లక్ష్యమై యుండవలెను.

12. మానవతయొక్క కలయిక కేవలం ప్రేమవల్ల, సహానుభూతివల్ల. న్యాయం / సహనశీలత వల్ల మాత్రమే సంభవనీయం, ఈర్ష్య మరియు ఘృణవల్లకాదు.

13. జనులు నిజంగా, వారు ఎంతమేరకు దాని స్థితికి, వికసిత బుద్ధికి, మరియు సదాచారతకు హక్కుదార్లు అయి వుందురో అంతకంటె ఎక్కువగా స్వతంత్రతను / సంపదను దీర్ఘకాలం అనుభవింపజాలరు.

14. జాతీయ స్మృతులు/దురాగ్రహం దీర్ఘకాలం స్థాయిగ నుండునని ఇతిహాసం మనకు తెలుపుచున్నది.

15. తత్వజ్ఞానం/దరిద్రత హిమపర్వతంవంటిది. అదృశ్య, భావహీనం మరియు అవ్యక్తిగతమైనప్పటికీ అవి మన జీవనమును గుండచేసి వేయగలవు.

16. పన్ను విధికి/పరంపరకు అసమ్మతి మానవ పరివారమందలి ఇతర సభ్యులపట్ల మన ఋణమును అంగీకరించుటలో మన విఫలతా దృష్టాంతము అయి వున్నది.

17. ఒకరి తత్వజ్ఞానం ఎట్టిదో వారి జీవన దృష్టి / రీతి అట్టిదే.

18. దుర్బలుల / జ్ఞానుల మనవులను తిరస్కరించగలుగునది హఠంగాని ధైర్యం కాదు.



వేస్తాను. మంచి పిల్లను చూసి పెళ్ళి చేసుకొంటాను. జీవితంలో ఎన్నో సుఖాల్ని పొందుతాను...' అంటూ రెండుచేతులెత్తి ఆ బిచ్చగాడు రామనాథానికి దణ్ణం పెట్టాడు.

రామనాథం నిశ్చేష్టుడై రాతిబొమ్మలా నిలబడిపోయాడు.

ప్రక్కనే పేవ్‌మెంట్‌మీద ఒకాయన లాటరీ టిక్కెట్లు పర్చుకొని, 'అదృష్టం మీ చేతుల్లోకి దూకబోతుంది. ఒక్క రూపాయికి మూడులక్షల రూపాయలు లాటరీకట్టి లక్షాధికారులు కండి!' అంటూ అరుస్తున్నాడు. అక్కడికెళ్ళాడు ఆ బిచ్చగాడు. జేబులోవున్న తొంభై అయిదు పైసలకు, ఆ అయిదు పైసలు కలిపి— ఓ లాటరీ టిక్కెట్టు కొన్నాడు ఆ బిచ్చగాడు.

రామనాథానికి తల గిర్రున తిరిగింది.

ఆ బిచ్చగాడికి జీవితంపై ఎంత ఆశ? — తన ఆర్థిక సమస్యలకూ, కష్టాలకూ, దుఃఖాలకూ—ఈఆశ ఎందుకు ఔషధం కాకూడదు! తనూ ఓ లాటరీ టికెట్టు కొంటే! తనకి రాకూడదా ఆమూడు లక్షల ప్రైజు? ఆ డబ్బు వస్తే—తన బ్రతుకెంత సుఖపడుతుంది? అప్పులన్నీ తీర్చి, తనూ మేడకట్టవచ్చు ఇంపాలాకారు కొనవచ్చు. బ్యాంకు నిల్వలు పెంచుకోవచ్చు. భార్యనూ, పిల్లల్నీ సుఖసంతోషాలతో నింపవచ్చు. లక్ష్మీ కటాక్షంతో జీవితపు రంగులూ, హంగులూ మారతాయి. తనకి అదృష్టం పడుతుందేమో!— స్వర్గ నరకాలమధ్య స్వప్నమే జీవితం!

రామనాథం గబుక్కున లాటరీ టిక్కెట్లు అమ్మే దుకాణం దగ్గరకు వచ్చాడు హరివిల్లులాంటి ఆశనిండిన మనస్సుతో.

'ఎంతోయ్ లాటరీ టిక్కెట్టు?' అన్నాడు రామనాథం కొత్త ఉత్సాహంతో

'ఒక్క రూపాయి బాబుగారూ!'

వొంటికి చెమటపట్టి, నీళ్ళు కారిపోయిన రామనాథం అరిచేయి విప్పాడు.

అరిచేతిలోవున్న తొంభై అయిదు పైసల చిల్లరడబ్బులు ఏడ్పు మొహంతో చూశాయి.